“మీరు యూదులతో యుద్ధం చేయనంత వరకు ప్రళయ ఘడియ స్థాపించబడదు. తన వెనుక దాగి ఉన్న యూదుని గురించి ఒక శిల “ఓ ముస్లిమా! ఓ యూదుడు నా వెనుక దాగి ఉన్నాడు. వాడిని సంహరించు” అని పలికేటంత వరకు ప్రళయ ఘడియ స్థాపించబడదు

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: “మీరు యూదులతో యుద్ధం చేయనంత వరకు ప్రళయ ఘడియ స్థాపించబడదు. తన
వెనుక దాగి ఉన్న యూదుని గురించి ఒక శిల “ఓ ముస్లిమా! ఓ యూదుడు నా వెనుక దాగి ఉన్నాడు. వాడిని సంహరించు” అని పలికేటంత వరకు ప్రళయ ఘడియ స్థాపించబడదు.
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ముస్లిములు మరియు యూదులు ఒకరితోనొకరు యుద్ధానికి పాల్బడనంత వరకు ప్రళయ ఘడియ స్థాపించబడదు అని తెలియజేస్తున్నారు. (ఆ యుద్ధంలో) ఒకవేళ యూదుడు ఒక శిల వెనుక దాక్కోవడానికి పారిపోయినా, అల్లాహ్ (తన అనుఙ్ఞతో) ఆ శిల మాట్లాడేలా చేస్తాడు. దానితో అది ముస్లిమును కేకవేసి తన వెనుక యూదుడు దాక్కుని ఉన్నాడని అంటుంది. అతడు వచ్చి యూదుడిని సంహరించే వరకు అలా అంటూనే ఉంటుంది.

https://sunnah.global/hadeeth/te/show/65023